# సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్

తెలంగాణ రాష్ట్ర కమిటి

# CENTRE OF INDIAN TRADE UNIONS

Telangana State Committee

అధ్యక్షులు : చుక్క రాములు | ప్రధాన కార్యదర్శి : ఎం. సాయిబాబు

ప్రచార/ప్రచురణార్థం | తేది : 27-01-2021

## తిరోగమన దిశలో పిఆర్‌సి రిపోర్టు
## ఉద్యోగులను వంచించిన నివేదిక - ఐక్యంగా పోరాడండి.

- సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు

తెలంగాణ రాష్ట్ర ప్రథమ పిఆర్‌సి నివేదిక తిరోగమన దిశలో ఉందని, దేశంలోను, రాష్ట్రంలోను అమలుచేస్తున్న నూతన ఆర్థిక విధానాల ప్రభావంలోనే నివేదిక ఉందని, లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను తన నివేదిక ద్వారా వంచించిందని సిఐటియు రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఉద్యోగుల ఆశలకు అనుగుణంగా రిపోర్టులో సవరణ చేసేవరకు ఐక్యంగా పోరాడటమే ప్రత్యామ్నాయమని ఉద్యోగులకు పిలుపునిచ్చింది.

ఫిట్‌మెంట్ 40% నుండి 80% వరకు పెంపుదల ఉండాలని ఉద్యోగ సంఘాలు కోరినట్లు తెలిపిన పిఆర్ కమీషన్, కేవలం 7.5% ఫిట్‌మెంట్‌ను ప్రతిపాదించడం ఉద్యోగులకు ద్రోహం చేయడమే అవుతుంది. దేశవ్యాప్తంగా రూ.24,000/-లు కనీస వేతనంగా ఉండాలని కార్మికవర్గం పోరాడుతుంటే, కేంద్రం 7వ పిఆర్‌సి ఇచ్చిన దానికంటే కేవలం రూ.1,000/-లు పెంచి రూ.19,000/-లు మాత్రమే సిఫారసు చేయడం అన్యాయం. ఫిట్‌మెంటులో పెంచిన 7.5% కూడా ఉద్యోగులకు లబ్ధి చేరకుండా, ఇంటింటి అలవెన్సును 30% నుండి 24% తగ్గించడంతో 6% తమ జీతం తరిగిపోయి కేవలం 1.5% మాత్రమే పెరుగుదల ఉంటుంది. ఇది అత్యంత దారుణం. అలాగే అన్ని స్లాబ్‌లను తగ్గించారు.

ఎన్‌పిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలుచేయాలని కోరుతుంటే, దానిపైన కమీషన్ స్పందించలేదు. పైగా 20% పిఆర్‌సిలో ఇచ్చిన క్వాంటమ్ ఆఫ్ 70 సం॥లు దాటిన పెన్షనర్లకు ఇవ్వలేదు. సుదీర్ఘకాలంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాల పెంపుకు ఎలాంటి ప్రతిపాదన చేయలేదు. 4వ తరగతి ఉద్యోగులకు రూ.24,000/-లు, 3వ తరగతి ఉద్యోగులకు రూ.32,000/-లు ఆపై ఉద్యోగులకు రూ.40,000/-లు కనీస వేతనం ఉండాలనే డిమాండ్‌ను పిఆర్‌సి పట్టించుకోకుండా కేవలం మినిమం బేసిక్-పే రూ.19,000/-లుగా నిర్ణయించడం అన్యాయం.

స్వంత రాష్ట్రం వస్తే తమకు న్యాయం జరుగుతుందని భావించిన లక్షలమంది ఉద్యోగులకు తొలి పిఆర్‌సి నివేదికలోనే నిరాశపరిచింది. దీనిలో మార్పు కోసం మొత్తం ఉద్యోగవర్గం ప్రభుత్వం ఒత్తిడి తెచ్చేందుకు ఐక్యంగా పోరుచేయాలని పిలుపునిస్తున్నాం.

(చుక్క రాములు)
రాష్ట్ర అధ్యక్షులు

(పాలడుగు భాస్కర్)
రాష్ట్ర కార్యదర్శి